RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 | సంచిక: 340 | ప్రాంతం: ADILABAD | HYDERABAD | తేదీ: 22 జూన్, 2026 | WWW.REPUBLICHINDUSTAN.IN | ధర: రూ. 5/- | పేజీ: 1

## संस्कृति मंत्रालय ने दिल्ली, अमृतसर और कोलकाता में विभाजन विभीषिका स्मृति दिवस मनाया

**राज्यों तथा केंद्र शासित प्रदेशों ने भी देश भर में आयोजन किए**

**कार्यक्रमों में विभाजन के पीड़ितों को स्मरण किया गया और प्रभावित लोगों के धैर्य एवं दृढ़ता को सम्मानित किया गया**

प्रविष्टि तिथि: 15 AUG 2026 10:56PM by PIB Delhi

भारत सरकार के संस्कृति मंत्रालय ने 14 अगस्त 2026 को दिल्ली, अमृतसर और कोलकाता में आयोजित विभिन्न स्मृति कार्यक्रमों के माध्यम से



## ఆదిలాబాద్‌లో చెన్నై షాపింగ్ మాల్ నూతన శాఖను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆగస్టు 15, 2026 – ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ చెన్నై షాపింగ్ మాల్ నూతన శాఖను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు యాజమాన్యం స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆదిలాబాద్‌లో ప్రముఖ వ్యాపార సంస్థలు తమ శాఖలను ఏర్పాటు చేయడం జిల్లా ఆర్థికాభివృద్ధికి మంచి సూచిక అని అన్నారు. చెన్నై షాపింగ్ మాల్ వంటి సంస్థలు జిల్లాలో సేవలు ప్రారంభించడం వల్ల ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు, ఆధునిక డిజైన్లు, విభిన్న కలెక్షన్లు

## కన్నుల పండుగగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఆగస్టు 15, 2026-ఆదిలాబాద్ : పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహణ* – *జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ*

ఆదిలాబాద్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

వేడుకలకు వచ్చిన ప్రభుత్వ సలహాదారుకు జిల్లా అధికారులు పూల మొక్క అందించి ఘన స్వాగతం పలికారు. జాతీయ గీతం, రాష్ట్ర గీతాలాపన అనంతరం కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల ఆదిలాబాద్ జిల్లా పలు రంగాల్లో ముందంజలో నిలుస్తోందని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో మరింత అంకితభావంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రభుత్వ సలహాదారు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు కలిసి విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని, ప్రజాసేవలో ఇదే నిబద్ధత కొనసాగించాలని ఆకాంక్షించారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి ప్రదర్శన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. పోలీస్ శాఖ నిర్వహించిన ఆకర్షణీయ పరేడ్ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఏ ఎస్పీలు మౌనిక, రుత్విక్ సాయి కోటే, డి ఎఫ్ వో చిన్న విశ్వనాధ్ భూసా రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.